క్లుప్తంగా

ఉపాధ్యాయుడి నుంచి డీఎస్పీగా ఎంపిక


రవికుమార్

తిరుమలగిరి: ప్రభుత్వం గురువారం ప్రకటించిన గ్రూప్–1 ఫలితాల్లో నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పి. రవికుమార్ డీఎస్పీగా ఎంపికయ్యారు. ఈయన న ప్రస్తుతం తుంగతుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. రవికుమార్ ఫణిగిరి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పూర్తిచేసుకుని, ఇంటర్, డిగ్రీ తిరుమలగిరిలో చదివారు. ఆ తర్వాత నకిరేకల్ బీఈడీ పూర్తి చేసి 2009 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. అనంతరం ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే గ్రూప్–1 సాధించాలనే పట్టుదలతో నిరంతరం కష్టపడ్డారు. తన మొదటి ప్రయత్నంలోనే గ్రూప్–1 రాసి డీఎస్పీగా ఎంపికైనట్లు తెలిపారు. రవికుమార్ డీఎస్పీగా ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రూ.50వేలు విరాళం


విరాళం అందజేస్తున్న ఎర్ర యాదగిరి

తిరుమలగిరి : నాగారం మండల పరిధిలోని ఫణిగిరిలో ఉన్న మసీదు అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర యాదగిరి గురువారం ముస్లిం మత పెద్దలకు రూ.50,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని మసీదులో మౌలిక వసతులు లేక ముస్లింలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మసీదులో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా రూ.50వేలు విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి, పానుగంటి నరసింహారెడ్డి, రెడ్డిమల్ల విజయ, నాతి వీరమల్లు, వల్లాల రామయ్య, నాతి వెంకన్న, పంది అవిలయ్య, రావుల సత్తయ్య, ముదిరెడ్డి శేఖర్‌రెడ్డి, బత్తుల కరుణాకర్, జంపాల జన్నయ్య, ఆకారపు సోమయ్య, జూలూరు జనార్దన్, యాట భాస్కర్, గట్టు లక్ష్మీకాంత్, జంపాల రవి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి


ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న జీపీ వర్కర్స్, యూనియన్ నాయకులు

సూర్యాపేట : గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు తప్పిర్తి గంగరాజు అన్నారు. గురువారం ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నెలలు గడుస్తున్నా జీతా లు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దసరా పండుగకు పస్తులు ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు నాగమ్మ, మండల నాయకులు మాతంగి నాగయ్య, మురగుండ్ల వెంకన్న, ఎడ్ల జలేందర్, పూలమ్మ, షఫీ పాల్గొన్నారు.

29నుంచి కబడ్డీ పోటీలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి ఆధ్వర్యంలో ఈ నెల 29నుంచి వచ్చే నెల 1వరకు మండల, గ్రామ యూత్ కాంగ్రెస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాల విజయవంతానికై గురువారం గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడారు. ఓపెన్ టు ఆల్ పద్ధతిలో నిర్వహించే క్రీడలలో విజేతలకు మొదటి బహుమతి రూ.30,016, ద్వితీయ బహుమతి రూ.20,016, తృతీయ బహుమతి రూ.15,016, చతుర్థ బహుమతి రూ.10,016 చొప్పున అందజేయనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9390146292, 9640184506, 9985370057 సెల్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నేతకాని వెంకన్న


వెంకన్నను సన్మానిస్తున్న జిల్లా కార్యవర్గం

సూర్యాపేట అర్బన్ : కార్మిక బంధు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత నేతకాని వెంకన్న టీజీఎస్‌పీడీసీఎల్ డిస్కమ్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వరుసగా 5వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు గురువారం పట్టణ కేంద్రంలోని విద్యుత్ కార్మిక సంక్షేమ భవనంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్కమ్ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, సూర్యాపేట, హుజూర్‌నగర్ డివిజన్ పరిధిలోని పలువురు విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్ర సంస్కృతికి ప్రతీక.. బతుకమ్మ


సూర్యాపేట టౌన్ : ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు


సూర్యాపేటటౌన్ : శ్రీభాష్యం కళాశాలలో బతుకమ్మ వేడుకలు


సూర్యాపేట : బతుకమ్మ ఆడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, తదితరులు


మద్దిరాల : కుక్కడంలోని చెరువు కట్ట వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సూర్యాపేట : తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో 5వ రోజు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళలు రంగు రంగు పూలతో బతుకమ్మలు చేసి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం కార్యదర్శి బానోతు బాలమ్మ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, స్ఫూర్తి క్లబ్ చైర్మన్ కోన ఆండాళ్లు, తన్నీరు ప్రమీల, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.శ్రవణ్ కుమార్, లైబ్రరియన్ వి.శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంవీ రంగారావు, కె.విజయభాస్కర్, పి.సృజన, తెలంగాణ రాష్ట్ర ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు, తెలంగాణ పెన్షనర్ల సంఘం నాయకుడు పి. నాగేశ్వరరావు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ డి.గంగాధర్, సెక్రటరీ సత్యేందర్, ప్రిన్సిపాల్ ముత్యాల రాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ దీప, స్వాతి, శాంతిప్రియ, శిరీష, కల్పన, అర్చన పాల్గొన్నారు.

శ్రీభాష్యం కళాశాలలో బతుకమ్మ వేడుకలు

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భాష్యం ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినిలు బతుకమ్మలను ఒకచోట పేర్చి ఆడి పాడి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తాటి నరేందర్, డైరెక్టర్లు శ్రీనాథ్, లెనిన్, రాకేష్, అధ్యాపకులు మాన్సింగ్ అనిత, కావేరి, నాగేశ్వర్ రావు, సతీష్, విజయలక్ష్మి, రాకేష్, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మద్దిరాల మండలం కుక్కడం గ్రామంలో గురువారం 5వ రోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామంలోని చెరువు కట్ట వద్ద ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో హైమావతి, నిరోషా, రేణుక, సరస్వతి, సీతక్క, తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే చోట గృహాలు ఉండడం ఉపయోగకరం

● మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


అధికారుల నివాస భవనాల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట : పనిచేసే చోటనే ఉద్యోగులకు గృహ సముదాయాలు ఉండటం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన సూర్యాపేట జిల్లా అధికారుల సమీకృత కార్యాలయ భవన సముదాయ ఆవరణలో రూ.8 కోట్ల 74 లక్షల వ్యయంతో నిర్మించిన కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఆర్‌ఓ, జిల్లా అధికారుల నివాస భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, అదనపు కలెక్టర్ సీతారామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ్ రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు ఘన నివాళి


కార్యక్రమంలో పాల్గొన్న మనం వికాస సభ్యులు

సూర్యాపేట అర్బన్ : గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతిని గురువారం మనం వికాస వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సూర్యాపేట జిల్లా స్థాయి పాటల పోటీలు నిర్వహించారు. మనం వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి సుమారు 80 మంది గాయకులు తరలివచ్చి తమ స్వరమాధుర్యంతో సంగీత ప్రియులను అలరించారు. సుధాకర్ పీవీసీ అధినేత శ్రీమీలా మహదేవ్, పెద్దిరెడ్డి రాజా, ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త గండూరి శంకర్, డాక్టర్ మిన్న శివ రామకృష్ణ, కక్కిరేని చంద్రశేఖర్, తోట శ్యామ్‌ప్రసాద్, మేడిగ ఈశ్వర్ కుమార్, జనాబ్ నవీస్ శ్రీధర్, మిరియాల రవికుమార్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ గాయకులు సుదర్శన్ రాజు, ప్రముఖ కళాకారులు, సీనియర్ ఉపాధ్యాయులు నాగయ్య, తెలుగు భాష ఉపాధ్యాయురాలు ప్రశాంతి, శీలా అవిలేను, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి


దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

సూర్యాపేట : పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి, రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలు దీన్ దయాళ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ సమాజంలో అణగారిన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేశారని, అంత్యోదయ సిద్ధాంతంతో చివరి మనిషి అభ్యున్నతే లక్ష్యంగా పని చేశారని తెలిపారు. ఆయన ఆలోచనలే నేడు బీజేపీకి మార్గదర్శకాలు అవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రుక్మారావు, పాండురంగాచారి, సాయిరెడ్డి, మురళీధర్ రెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి, శంకర్ నాయక్, తాళ్ల నరేందర్ రెడ్డి, జనిగల శ్రీను, చిత్తలూరి సోమయ్య, ఫణినాయుడు, గుడిసె వెంకన్న పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ, పారిశుద్ధ్య పనులు


కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, సిబ్బంది

సూర్యాపేట అర్బన్ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్ ప్రోగ్రాం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు అధికారులు పాల్గొని పారిశుద్ధ్య నిర్వహణ, మొక్కలకు పాదులు తీసే పనులు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి మాట్లాడారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా టీఎంసీ, సీఓలు, ఆర్పీలు, వార్డు అధికారులు, పారిశుద్ధ్య జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే లక్ష్యం

తిరుమలగిరి : ప్రతి మహిళా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని వైద్యాధికారి లిఖిత్ అన్నారు. గురువారం నూతనకల్ పీహెచ్‌సీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం బాగుపడుతుందని తెలిపారు. మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్మవ్యాధి నిపుణురాలు సువాయిభా జకీర్, సీహెచ్‌ఓ చరణ్‌నాయక్, సూపర్‌వైజర్ చిన్ని, మౌనిక, అనూహ్య, జ్యోతి, పుష్ప, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం


కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

సూర్యాపేట : అశ్వయుజ మాస స్వాతి నక్షత్రం సందర్భంగా చివ్వెంల మండల పరిధి ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని గురువారం ఘనంగా జరిపించారు. వేదపండితులు అరుట్ల రవికుమార చార్యులు, క్రిష్ణమాచార్యులు మంత్రోచ్చరణతో స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి, భూదేవి, శ్రీదేవిలతో వైభవంగా కల్యాణం జరిపించారు. అనంతరం ఉభయ దేవతలతో స్వామి వారికి తెప్పోత్సవం కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఏడీఈ మణికంఠ, ఆలయ కమిటీ చైర్మన్ చకిలం క్రిష్ణకుమార్, డాక్టర్ ఎ.రామయ్య, బందకవి క్రిష్ణమోహన్, శ్రీనివాస్, శ్రీరాములు, శంకరాచారి, నర్సయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరిని ఆదర్శ మున్సిపాలిటీగా నిలుపుతాం

● ఎమ్మెల్యే మందుల సామేల్


తిరుమలగిరి: దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే


నాగారంబంగ్లాలో చెక్కులు పంపిణీ..

తిరుమలగిరి : తిరుమలగిరిని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుతామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం తిరుమలగిరి మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బందికి తన సొంత డబ్బులతో నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేష్, మున్సిపల్ కమిషనర్ మున్వర్‌అలీ, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జెమ్మిలాల్, మాజీ మార్కెట్ చైర్మన్ మూల అశోక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో పని చేస్తున్న 417 మంది సిబ్బందికి గురువారం నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డును త్వరలోనే గ్రేడ్–1 మార్కెట్‌గా మారుస్తామని తెలిపారు.

పశు వైద్యశిబిరం ప్రారంభం..

మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే సామేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మార్కెట్ కార్యదర్శి సురేష్, మూల అశోక్‌రెడ్డి, సంకెపల్లి నర్సింహారెడ్డి, సామ ఆంజనేయులు, రాపాక సోమేష్, జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, ఏడీలు రవిప్రసాద్, వెంకన్న, మండల వైద్యాధికారి నవీన్, నరేష్, మౌనిక, ప్రియదర్శిని, స్వప్న పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీఓ లాజర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం నాగారం నాగారం మండల పరిధి నాగారంబంగ్లాలోని ఎమ్మార్పీ కార్యాలయంలో నాగారం, జాజిరెడ్డిగూడెం మండలాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికిషోర్ శర్మ, ఎంపీడీఓ మారయ్య, ఎంఈఓ వాసం ప్రభాకర్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి, పీఏసీఎస్ చైర్మన్‌లు పాలేపు చంద్రశేఖర్, గుడిపాటి సైదులు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, పాశం యాదవరెడ్డి, పసుపులేటి వెంకట్‌రెడ్డి, పానుగంటి నర్సింహారెడ్డి, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడి మృతికి పరిహారం చెల్లించాలి



మాట్లాడుతున్న ఎల్.భద్రయ్య

సూర్యాపేట : దక్కన్ సిమెంట్ కార్మికుడి మృతికి పరిహారం చెల్లించాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ భద్రయ్య అన్నారు. టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకీడులోని దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో తోటి కార్మికుడి మృతికి నష్ట పరిహారం చెల్లించాలని కార్మికులు ధర్నా చేస్తే పోలీసులు నిర్బంధం ప్రయోగించడం, నిర్బంధంపై తిరుగుబాటు చేస్తే కేసులు పెట్టి వేధించడం తగదన్నారు. మృతి చెందిన కార్మికుడికి పరిహారం చెల్లించేలా పోలీసులు యాజమాన్యంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక కో కన్వీనర్‌లు రేపాక లింగయ్య, షేక్ సుభాని, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వీరన్న, డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.యోగానంద్, డీటీఎఫ్ నాయకులు షేక్ ఉమర్, కార్మిక, రైతు సంఘాల నాయకులు అబ్దుల్ కరీం, మందడి వెంకటరెడ్డి, నర్సింహారావు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్, టీవీ వినియోగదారులకు అతి తక్కువ ధరలో అందిస్తున్న ఆకర్షణీయమైన ఫైబర్ ప్లాన్‌ను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పి.వెంకటేశం గురువారం ప్రకటనలో తెలిపారు. డిజిటల్ భారత్‌లో భాగంగా వినియోగదారులకు ఇంటర్నెట్, టీవీ ఛానెల్స్, ల్యాండ్ లైన్ ఫోన్‌ను కేవలం నెలకు రూ.299లకే అందజేస్తున్నట్లు తెలిపారు. దీంట్లో 460 టీవీ ఛానెళ్లు, తెలుగు టీవీ ఛానెళ్లు, 20ఎంబీపీఎస్ ఇంటర్నెట్, 500జీబీ డేటా, ఉచిత అన్‌లిమిటెడ్ కాల్స్ ఉంటాయని తెలిపారు. వీటితో పాటు 9 ఓటీటీలతో మరో ప్లాన్ రూ.399లకే అందుబాటులో ఉందని తెలిపారు. నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఓఎల్‌టీలు ఏర్పాటు చేశామని, గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ ఫ్రాంచైజీ కోసం లోకల్ కేబుల్ ఆపరేటర్లు తమను సంప్రదించవచ్చని తెలిపారు. తక్కువ ధరకే అన్ని సౌకర్యాలు కలిపి ఉన్న బీఎస్ఎన్ఎల్ కనెక్షన్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు దగ్గరలో ఉన్న బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్, 1800 4444ను సంప్రదించవచ్చని తెలిపారు.

కేసు నమోదు

తిరుమలగిరి : పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని వ్యక్తిపై దాడిచేసిన సంఘటనలో 8మందిపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. నూతనకల్ మండలం యడవెల్లికి చెందిన భయ్యా మహేష్ మండల కేంద్రం నుంచి బుధవారం సాయంత్రం ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఏనిగతల సోమయ్యతో పాటు మరో ఏడుగురు పాతకక్షల దృష్ట్యా మహేష్‌పై దాడి చేసి గాయపర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కాత్యాయని దేవి అవతారంలో దుర్గామాత


తిరుమలగిరిలో పూజలు చేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో పూజలు చేస్తున్న భక్తులు, నిర్వాహకులు

తిరుమలగిరి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు గురువారం శ్రీ కాత్యాయనీదేవిగా భక్తులచే పూజలందుకున్నారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలోని మండపం వద్ద తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేష్, మార్కెట్ కార్యదర్శి సురేష్, జమ్మిలాల్, రాపాక సోమేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మద్దిరాల మండల పరిధిలోని గ్రామాలలో దుర్గమాత నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారు గురువారం కాత్యాయని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. భవాని మాలధారులు, భక్తులు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్వాములు శిలివేరు చిరంజీవి, లింగయ్య, కాశీం, సతీష్, నర్సయ్య, సాగర్, నరేష్, యాకయ్య, శివ, చెర్రి పాల్గొన్నారు.

సూర్యాపేట : పెన్‌పహాడ్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం భక్తులు దుర్గామాత మండపాల వద్ద పూజలు నిర్వహించారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం గ్రామాల్లో భక్తులు గురువారం దుర్గామాత మండపాల వద్ద పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కళాకారుడు మేడిపల్లి వేణు పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

తిరుమలగిరి : అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పసుపులేటి వెంకట్ రెడ్డి అన్నారు. నాగారం మండలం మాచిరెడ్డిపల్లిలో దుర్గామాత వద్ద గురువారం నాతి మహేష్ రాజేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పిన్నమరెడ్డి వాసురెడ్డి, నాతి కృష్ణయ్య, మాముసూర్ మహేష్, నాతి కర్ణాకర్, చిత్ర రాము, మాధ అశోక్, పిన్నమరెడ్డి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


మద్దిరాల మండలం కుక్కడంలో..


నాగారం మండలం మాచిరెడ్డిపల్లిలో అన్నదానం..

సంక్షిప్త సమాచారం

ఇళ్ల పనులు ప్రారంభం

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, టి.జలేంధర్, నర్సింగ కృష్ణమూర్తి, విక్రం, ఖాజ, అనిల్, వీరయ్య, రమేష్, యాగయ్య పాల్గొన్నారు.

ప్రపంచ ఫార్మసీ డే వేడుకలు

అర్వపల్లి : ప్రపంచ ఫార్మసీ డే సందర్భంగా గురువారం స్థానిక పీహెచ్‌సీలో కేక్ కట్ చేసి ఫార్మసిస్టు అనూషను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్‌నాయక్, సీహెచ్‌ఓ ఎం.బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, ఎంఎల్‌హెచ్‌పీ ఉదయ్, నర్సింగ్ అధికారులు సునీత, కళమ్మ, సిబ్బంది నీరజ, శైలజ పాల్గొన్నారు.

దీర్ఘకాలిక భూసమస్యల పరిష్కారానికి కృషి

తిరుమలగిరి : నూతనకల్ మండల పరిధిలోని గ్రామాల్లో దీర్ఘకాలికంగా ఉన్న భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిల్పకుంట్ల, నూతనకల్, ఎర్రపహాడ్, పెదనెమిల, దిర్శనపల్లి, యడవెల్లి గ్రామాల్లో జెన్నారెడ్డి దేశ్‌ముఖ్ కుటుంబానికి చెందిన భూములను రైతులు భూ సంస్కరణ చట్టానికి ముందు కొనుగోలు చేసినప్పటికీ వివిధ కారణాలతో నేటికీ పట్టా మంజూరు కాలేదని ఆయన తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద నూతనకల్, మద్దిరాల మండలాలను ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఈ గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్న కారణంగా సాగులో ఉన్న రైతులు తమ విస్తీర్ణంను సర్వే టీమ్‌లకు చూపించాలని కోరారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం, కుంచమర్తి, కోడూరు, లోయపల్లి, వేల్పుచర్ల, కాసర్లపహాడ్, పర్సాయపల్లి గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు గురువారం అర్వపల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు బి.సైదులు, టి.జలేంధర్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు క్షేత్రస్థాయి శిక్షణ

తిరుమలగిరి : నాగారం మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు వృత్తి విద్య కోర్సుల్లో భాగంగా బ్యూటీ అండ్ వెల్నెస్‌పై గురువారం క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి.చంద్రబాబు మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీస్తుందన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు విజయలక్ష్మి, ఒకేషనల్ కోఆర్డినేటర్ కిషన్, ట్రైనర్ తిరుమల పాల్గొన్నారు.

బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాపాలి

తిరుమలగిరి : బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకాగా పని చేస్తాయని తుంగతుర్తి సీడీపీఓ శ్రీజ అన్నారు. గురువారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని కమ్యూనిటీ హాల్‌లో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కందుకూరి మంగమ్మ, ఎండీ.ఖైరున్నీసాబేగం, అంగన్‌వాడీ టీచర్లు శోభ, ప్రపుల్లారాణి, ఫరీదా, జ్యోతి, కవిత, అరుణ, అండాలు, స్వప్న, మంజుల తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎన్ఎం లక్ష్మీబాయి అన్నారు. గురువారం నాగారం మండలం పస్తాల గ్రామంలోని అంగన్‌వాడీ 1, 2 కేంద్రాలలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వడ్లకొండ మంజుల, మేడే సుశీల, ఆయాలు నాగమ్మ, హేమలత, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.